జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
సోమవారం 3,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

### - పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, మార్చి 02 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆదివారం జయంతి వేడుకలు చేపట్టగా, జిల్లా కలెక్టర్...

2లో..



# జీతాలు లేక పారిశుద్ధ్య కార్మికుల ఇబ్బందులు..!

- కుటుంబ అవసరాల కోసం బయట అప్పులు చేయక తప్పట్లేదు..
- ప్రతి నెల ఐదో తారీకు లోపు జీతాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు
- ప్రతినెల జి.పి నుండి పంపిస్తున్నాము ఎస్.టి.ఓ నుండి విడుదల కావడం లేదని, పంచాయతీ కార్యదర్శి
- మురుగు నీరు వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
- ఎమ్మార్పీఎస్ ధర్మయ్య జిల్లా ఉపాధ్యక్షుడు

**పర్వతగిరి, మార్చి 02 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల జీతాలు సకాలంలో అందడం లేదని, గత సంవత్సరము నవంబర్ నుండి నేటి వరకు జీతాలు అందక కుటుంబ పోషణలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు 50 వేలకు పైగా జీతాలు తీసుకునే వారికి మాత్రం ఐదో తారీకు లోపు వారి ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందని, పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం నిధులున్నను, ఇష్టం వచ్చినప్పుడు, గుర్తుకు వచ్చినప్పుడు జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ అవసరాల కోసం, బయట అప్పులు తెచ్చుకొని వాడుకుంటున్నామని, జీతం వచ్చిన తర్వాత అవసరాలకు సరిపోక, అప్పులు తీర్చలేక, ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల ఐదో తారీకు లోపు జీతాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వివరాలు 2లో..

## వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల..






**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 2 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫర్టిలైజర్స్ అసోసియేషన్ హనుమకొండ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అసోసియేషన్ నియమ నిబంధనలు ప్రకారం అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా గౌరీశెట్టి నాగరాజు,కోశాధికారిగా నరసింహారెడ్డి ని పాత కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులు అరుంధతి పరమేశ్వర్,పున్నమి రాజేందర్ రెడ్డి,సరస్వతి రమేష్,ఆకుల హరేందర్,యామిని వెంకట్రావు, కిసాన్ సత్యనారాయణ రెడ్డి, గాయత్రి రామచంద్రారెడ్డి ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.అధ్యక్షుడిగా పనిచేసి అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణంలో,ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అసోసియేషన్ బిల్డింగ్ ను ఎవరు కనివిని ఎరుగని రీతిలో నిర్మాణం చేసినందుకుగాను,అసోసియేషన్ ఉన్నతికి పాటుపడినందుకుగాను, అసోసియేషన్ నాయకులంతా హర్షం వ్యక్తం చేశారు. వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## "రెడిన్ కలర్ ల్యాబ్" వారి ఆధ్వర్యంలో నిర్మించిన రిసార్ట్ ప్రారంభం..



**దామెర, మార్చి 2 (ప్రజాజ్యోతి) :** దామెర మండల కేంద్రంలో "రెడిన్ కలర్ ల్యాబ్" వారి ఆధ్వర్యంలో నిర్మించిన రెడిన్ హొటల్ అండ్ రిసార్ట్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం దామెర మండల కేంద్రంలో రెడిన్ కలర్ ల్యాబ్ అధినేత గాదె లింగమూర్తి నెలకొల్పిన ఫ్యామిలీ రిసార్ట్ అండ్ హొటల్ ఎమ్మెల్యే ప్రారంభించారు.

వివరాలు 2లో..

# జీతాలు లేక పారిశుధ్య కార్మికుల ఇబ్బందులు..!

- కుటుంబ అవసరాల కోసం బయట అప్పులు చేయక తప్పట్లేదు..
- ప్రతి నెల ఐదో తారీకు లోపు జీతాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు
- ప్రతినెల జి.పి నుండి పంపిస్తున్నాము ఎస్.టి.ఓ నుండి విడుదల కావడం లేదని, పంచాయతీ కార్యదర్శి
- మురుగు నీరు వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
- ఎమ్మార్పీఎస్ ధర్మయ్య జిల్లా ఉపాధ్యక్షుడు

పర్వతగిరి, మార్చి 02 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల జీతాలు సకాలంలో అందడం లేదని, గత సంవత్సరము నవంబర్ నుండి నేటి వరకు జీతాలు అందక కుటుంబ పోషణలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు 50 వేలకు పైగా జీతాలు తీసుకునే వారికి మాత్రం ఐదో తారీకు లోపు వారి ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందని, పారిశుధ్య కార్మికులకు మాత్రం నిధులున్నను, ఇష్టం వచ్చినప్పుడు, గుర్తుకు వచ్చినప్పుడు జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ అవసరాల కోసం, బయట అప్పులు తెచ్చుకొని వాడుకుంటున్నామని, జీతం వచ్చిన తర్వాత అవసరాలకు సరిపోక, అప్పులు తీర్చలేక, ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల ఐదో తారీకు లోపు జీతాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత కార్యదర్శిని సంప్రదించగా మండలంలో కేవలం పర్వతగిరి గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రమే గత సంవత్సరం నవంబర్ నుండి అందలేదని, ప్రతినెల జి.పి నుండి పంపిస్తున్నామని ఎస్.టి.ఓ నుండి విడుదల కావడం లేదని తెలిపారు.

## జి.పి సిబ్బందికి రెగ్యులర్గా జీతాలు ఇస్తున్నాము : గ్రామ ప్రత్యేక అధికారి శంకర్ నాయక్



పర్వతగిరి గ్రామ ప్రత్యేక అధికారి మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాకున్నా మిగులు బడ్జెట్ కలిగిన పర్వతగిరి గ్రామపంచాయతీ లో జనరల్ ఫండ్ ఉందని, ఆ నిధుల నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం జరుగుతుందని, దీనిలో భాగంగానే గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ రెండు నెలల జీతాల కోసం ఎస్.టి.ఓ కి పంపించామని పర్వతగిరి మండల ఎంపీడీవో స్థానిక ప్రత్యేక అధికారి మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. పర్వతగిరి గ్రామ పంచాయతీకి రూముల నుండి నుండి వచ్చే అద్దెలు, అంగడి వేలం పాట ద్వారా వచ్చే నిధులు, వ్యాపార లైసెన్సులు, చెరువుల నుండి వచ్చే ఆదాయము, ఇంటి పన్నులు తదితర వాటి ద్వారా వచ్చే బడ్జెట్ ఖర్చుల కంటే ఆదాయమే ఎక్కువగా ఉందని చెప్పారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల గురించి చరవాణి ద్వారా ఎస్.టి.ఓ అధికారి నుండి వివరాలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు అందుతాయని తెలిపారు.

## ప్రత్యేక సైడు కాలువ నిర్మించాలని డిమాండ్

### ఎమ్మార్పీఎస్ ధర్మయ్య జిల్లా ఉపాధ్యక్షుడు



ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు స్థానికుడు జిల్ల ధర్మయ్య మాట్లాడుతూ పర్వతగిరి మండల కేంద్రంలోని దళిత కాలనీలో సైడ్ కాల్వలను నెల లేదా రెండు నెలలకు ఒకసారి శుభ్రం చేస్తున్నారని, దీని వలన మోరీలలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు నీరు నిల్వ ఉంటున్నాయని, రాత్రి సమయంలో దోమల ద్వారా కాలనీవాసులం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. తక్షణమే గ్రామపంచాయతీ నుండి దోమల మందు పిచికారి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ కాలనీలో మాజీ ఎంపిటిసి బొట్ల మహేంద్ర ఇంటి నుండి హర్షం యాకయ్య ఇంటి వరకు, బొట్ల యాకయ్య ఇంటి నుండి కొక్కుల ఉప్పలయ్య ఇంటి వరకు గల రెండు సైడ్ కాలువల మురుగునీరు బయటికి వెళ్లలేక పోతున్నాయని, రైతులు కూడా మురుగు నీరు వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే హర్షం యాకయ్య ఇంటి నుండి, కొక్కుల ఉప్పలయ్య ఇంటి వద్ద నుండి ముత్తడి చివరి వరకు ప్రత్యేక సైడు కాలువ నిర్మించాలని డిమాండ్ చేశారు. దీనివలన పైన తెలుపుబడిన రెండు కాల్వల మురుగునీరు నిలువ లేకుండా బయటికి వెళ్లిపోతే, ప్రక్కన రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని, మురుగునీరు నిల్వ లేకుండా ఉండడం ద్వారా కాలనీ వాసులకు దోమల బెడద తప్పుతుందని తెలిపారు.

## కంపు కొడుతుంది కాస్త పట్టించుకోండి ఇస్తారు : గ్రామస్తుడు నీరటి సంపత్



మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు సెంటర్లో నీరటి సంపత్ మాట్లాడుతూ మా ఇంటి ముందు సైడ్ కాలువలో గత మూడు నెలలుగా మురుగునీరు నిలుసుంది. ఇదే విషయమై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. నీరు మొరిగి కంపు వాసన కొడుతూ దోమలు పెరిగి విపరీతమైన ఇబ్బంది పడున్నాము. ఇక్కడ ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయి ఇప్పటికైనా అధికారులు మేల్కొని సైడ్ కాలువ నీరు వెళ్లే విధంగా చేయగలరు లేదంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా కాలనీవాసులు అందరం కలిసి కలెక్టర్ ఆఫీస్ లో నిర్వహించే గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు



డాక్టర్ సత్య శారద హాజరై మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. వివిధ శాఖల అధికారులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి , డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- ఒకే తండాలో దుర్గమ్మ బొడ్రాయి ప్రతిష్టాపన
- పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీ రెడ్డి



రాయపర్తి, మార్చి 2, (ప్రజా జ్యోతి): రాయపర్తి మండలంలోని ఏకే తండాలో నూతన బొడ్రాయి పండుగ, నూతన హనుమాన్ విగ్రహ ప్రతిష్టపన, మరియు దుర్గమ్మ పండుగలో ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి .రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ, దుర్గమ్మ పండుగ, మరియు నూతన హనుమాన్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమాలలో ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి పండుగలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజాన్ని ఏకం చేస్తాయని, సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అదనంగా, వారు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దతుతో తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఝాన్సి రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు, టిపిసిసి మాజీ రాష్ట్ర కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# నూతన వధూవరులు సుఖ సంతోషాలతో ఉండాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి మార్చి 02 ( ప్రజా జ్యోతి ) : మండలంలోని బొమ్మెర, పెద్ద తండ(బి), హట్యా తండా, కొండాపురం గ్రామాలలో నూతన వధూవరులను ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. నూతన వధూ వరులు సుఖ సంతోషాలతో దాంపత్య జీవితం గడపాలని మనస్పూర్తిగా కోరు కుంటూన్నారు. వారితో ధరావత్ గాంధీ నాయక్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ పుస్కూరి శ్రీనివాసరావు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కారుపోతుల వేణు, జరుపుల బాలు నాయక్, బానోత్ మహేందర్ నాయక్, పసుల వెంకట్ ముదిరాజ్, లకావత్ వెంకట్ నాయక్ - శ్రావణ్ ముదిరాజ్, సురేష్ నాయక్, గర్వందుల మల్లేష్, జోగు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# "రెడిన్ కలర్ ల్యాబ్" వారి ఆధ్వర్యంలో నిర్మించిన రిసార్ట్ ప్రారంభం..

దామెర, మార్చి 2 (ప్రజాజ్యోతి) : దామెర మండల కేంద్రంలో "రెడిన్ కలర్ ల్యాబ్" వారి ఆధ్వర్యంలో నిర్మించిన రెడిన్ హోటల్ అండ్ రిసార్ట్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం దామెర మండల కేంద్రంలో రెడిన్ కలర్ ల్యాబ్ అధినేత గాదె లింగమూర్తి నెలకొల్పిన ఫ్యామిలీ రిసార్ట్ అండ్ హోటల్ ఎమ్మెల్యే ప్రారంభించారు. పచ్చని పంట పొలాల మధ్య స్వచ్ఛ మైన వాతావరణంలో రిసార్ట్ నిర్మించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎంజాయ్ చేసేందుకు అనువుగా బర్త్ డే ఫంక్షన్స్, పెళ్లి రోజు కార్యక్రమాలు, వివిధ ఫంక్షన్స్ చేసుకునేందుకు అనువుగా నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, రెడిన్ కలర్ ల్యాబ్ అధినేత గాదె లింగమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, బిల్లా రమణారెడ్డి, జక్కుల రవీందర్, గంగిడి శ్రీధర్ రెడ్డి, పోల్సాని అనిల్ రెడ్డి, సదిరం పోచయ్య, దురిశెట్టి బిక్షపతి, దామెర శంకర్, దాసమల్ల కిరణ్, దామెర రమేష్, దామెర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామెర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి మార్చి, 2(ప్రజాజ్యోతి):** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివాహ మహోత్సవాల వేడుకలకు ఆదివారం పాల్గొని నూతన వస్త్రాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ నూతన వధూవరులను ఆశీం-ర్వదించడం అదనంగా ఉందని, పార్టీ కార్యకర్తల కృషి, నిబద్ధత పార్టీ బలోపేతానికి కీలకమని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని తెలిపారు. వారితో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల పార్టీ నాయకులు వీరమనేని యాకాంతరావు, భూమా రంగయ్య, కారు పోతుల శ్రీనివాస్, గోనె మహేందర్ రెడ్డి, గాదేపాక భాస్కర్, యాకయ్య పట్టణ యువజన నాయకులు, మహిళ , పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్ధిళ్ళ శ్రీపాద రావు జయంతి



**భూపాలపల్లి బ్యూరో మార్చి, 2(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో మాజీ స్పీకర్ దుదిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుద్ధిళ్ళ శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, డీఎల్పిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు. 8

## మండల కేంద్రంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**భూపాలపల్లి బ్యూరో మార్చి, 2(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పాద రావు గొప్ప వ్యక్తి అని మచ్చలేని మహా నాయకుడని రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 9

# బాబోయ్... కోతులు

- శివనగర్ లో వానరాల స్వైర విహారం
- భయాందోళనలో ప్రజలు
- పది రోజులలో ముగ్గురిపై దాడి





**వరంగల్ సిటీ, మార్చి 2 (ప్రజాజ్యోతి):** నగరంలో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయింది. గుంపులు గుంపులుగా తిరుగుతూ హల్చల్ చేస్తున్నాయి. దర్జాగా ఇళ్లలోకి దూరి వంట గదిలోని సామాన్లను చిందరవందర చేస్తున్నాయి. అడ్డు వచ్చిన వారిపై దాడి చేస్తున్నాయి. అంతే కాకుండా రోడ్లపై వెళున్న బాటసారులపై కూడా కోతులు దాడి చేస్తున్నాయి. దీంతో కొందరు భయపడి పరిగెత్తి కిందపడి గాయాల పాలవుతున్నారు. ఇలాంటి సంఘటనే నగరంలో చోటుచేసుకుంది. ఆదివారం 34వ డివిజన్ శివనగర్ లో బత్తుల సత్యం అనే వ్యక్తి తన ఇంటి ముందర కోతులు గుంపు ఉండగా పక్కనుండి ఇంట్లోకి వెళుతున్న క్రమంలో ఒక్కసారి కోతులు సత్యం పైకి దుసుకొచ్చాయి. దీంతో ప్రాణ భయంతో సత్యం పరిగెత్తుతూ జారి కింద పడడంతో చేతులకు కాళ్లకు గాయాల య్యాయి. రోడ్డుపై పడిపోయిన సత్యంపై కోతులు దాడి చేస్తుండగా గమనించిన కార్పొరేటర్ పిఏ బజ్జు అంజయ్య స్థానికులతో కలిసి రాళ్లతో, కర్రలతో కోతులను భయపెట్టగా అవి పారిపోయాయి. శివనగర్ పరిదిలో గత 10 రోజులలో కోతులు ముగ్గురిపై దాడి చేశాయి. 34వ డివిజన్ పారిశుద్ధ కార్మికురాలు గన్నారపు తేజమ్మ, పోలెపాక రాజులపై కోతులు దాడి చేశాయి. పారిశుద్ధ కార్మికురాలు తేజమ్మ తీవ్రంగా కోతుల దాడిలో గాయపడగా స్థానికులు, జవాన్ 108 ఫోన్ చేసి ఎంజిఎంకు తరలించారు. పోలేపాక రాజు కోతుల దాడిలో గాయపడ్డాడు. కోతులు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై, బాటసారులు చేతి సంచులతో వెళ్తుండగా వారిపై దాడి చేస్తున్నాయని స్థానికులు వెల్లడించారు. కోతులు ముక్కుమ్మడిగా ఇంట్లోకి చొరబడి నిత్యావసర వస్తువులు చిందరవందర చేస్తూ గృహస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయని గృహిణిలు వెల్లడించారు. స్థానికుడు బజ్జూరీ అంజయ్య మాట్లాడుతూ శివనగర్ లో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయిందని ముగ్గురే కాకుండా వేరే ప్రాంతంలో కూ డా కోతుల దాడులలో చాలా మంది గాయపడుతున్నారని అంజ య్య తెలిపారు. చిన్నపిల్లలు, ఆడవాళ్లు కోతుల భయంతో ఒంటరి గా బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కోతుల ను బంధించి అడవి ప్రాంతాలకు తరలించి కోతుల బెడద నుంచి విముక్తి కలిగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 10

# ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు



**మహాముత్తారం, మార్చి, 2(ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ళ శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. అలాంటి నాయకు ని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముంద ుకు తీసుకువెళ్ళడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నారు. తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీను బాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకి ఉప ముఖ్యమంత్రి వర్యులకి మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమళ్ల దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశిరాజ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లుగౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి చిడం బాపు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రాజు నాయక్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ అట్టెం రమేష్, సెక్రటరీ మోత్కూరి రవి, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. 7

# వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదం



**హసన్ పర్తి, మార్చ్-02(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో చింతల రాధా సమ్మయ్య గార్ల కూ తురు ఆశ -సురేష్ గార్ల హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి. మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్లపల్లి. తిరుపతి ,బండ చంటి రెడ్డి , బల్సకూరి, శ్రీనివాస్ ,చందరాజు సంతోష్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుల జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి మార్చి, 2(ప్రజాజ్యోతి):** ల..యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరపడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గజ్జల రమేష్ ,చిటుకూరి అనిల్ , బొల్లంపల్లి రాజు ,మాడుగుల చింటూ, అరవింద్ గౌడ్ , దిలీప్, రాజు,బొల్లంపల్లి రంజిత్, చిటుకూరి నితిన్, నిఖిల్, మహేష్ ,సందీప్, ,వేణు, స్వామి, పాల్గొన్నారు. 26

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే



**మరిపెడ, మార్చి, 2(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సీతారాంపురం హౌసింగ్ బోర్డ్ రహమానీయా మజ్జిద్ లో పవిత్ర రంజాన్ మాసం మొదటి ఉపవాస దీక్ష ఇఫ్తార్ విందు ను నన్నెసాబ్, గౌసియా బేగం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్– కేకే బ్రదర్స్,కేకే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఖలీల్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంచంద్రు నాయక్ హాజరై మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, యువ నాయకులు అభినవరెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,జిల్లా నాయకులు అఫ్జల్,మజ్జిద్ – ఏ – రహమానియా సదర్ సయ్యద్ సర్వర్ సాబ్,అఫ్సర్, బదిజ్జు మా,రజబ్ అలీ,ఉపాధ్యక్షులు, యాకుబ్ పాషా, సయ్యద్ లతీఫ్, సాజిద్,జహంగీర్,బాసిత్ ఖాన్, హబీబ్ ద్దీన్,గుండగని వెంకన్న,ముస్లిం మతపెద్దలు,ముస్లిం యువకులు పాల్గొన్నారు. 14

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే



**గణపురం మార్చి, 2(ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి నియోజవర్గంలోని వివిధ గ్రామాలతో పాటు, వివిధ ఫంక్షన్ హాళ్లలో జరిగిన పలువురి వివాహ వేడుకలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీం–ర్వదించారు. గణపురం మండలం కొండాపూర్ గ్రామంలో చిట్టిమల్ల రవి గారి కుమారుడి వివాహ వేడుకకు హాజరయ్యారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని లక్కం జయచంద్ర గార్డెన్స్ లో జరిగిన గడ్డం మొగిలి గారి కుమారుడి వివాహ వేడుకకు హాజరయ్యారు. 33

## వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ నాయకులు



**రాయపర్తి , మార్చి, 2(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి సమీప బంధువు శ్వేత రెడ్డి – ప్రమోద్ రెడ్డి వివాహం కిష్టపురం క్రాస్ రోడ్డు వద్ద వి.అర్. గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు. 3

# మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలి

**- ఎకరాకి రెండు లక్షల నష్టపరిహారం చెల్లించాలి**
**- బీఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి**



**వెంకటాపురం,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బర్లగూడెం పంచాయతీ పరిధిలో బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదివారం బహుజన సమాజ్ పార్టీ మండలం నాయకులు రైతులతో కలిసి పంటలను పరిశీలించడం జరిగిందని. ఈ సందర్భంగా బిఎస్పి మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి మాట్లాడుతూ..గత 15 రోజుల నుండి రైతులు మొక్కజొన్న సాగుచేసి నష్టపోయామని తమ గోడు కలెక్టర్ కు తెలియపరిచిన ఫలితం లేకపోయిందని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేయడానికి నియమించిన ఏ అధికారి వచ్చి మా పంటలను చూడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఎకరాకి మూడు నుంచి నాలుగు టన్నుల దిగుబడి రావాల్సిన మొక్కజొన్న ఒక టన్ను కూడా రాలేదని,రైతు పండించిన పంట కూలీల ఖర్చులు కూడా రాణి విధంగా ఉందని వాపోయారు. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ అన్నదాతకు అన్యాయం జరుగుతుంటే ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నారా...?లేరా అని మండిపడ్డారు. జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి రైతుల గోడు పట్టించుకోవట్లేదని,మండలంలో ఉన్న ప్రతిపక్ష నాయకులు కూడా మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికార,ప్రతిపక్షం పూర్తిగా బహుళ జాతి కంపెనీలకు మద్దతిస్తున్నారని అన్నారు. రైతులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ ఉంటుందని, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని తెలిపారు. ఇకనైనా అధికారులు కళ్ళు తెరచి మొక్కజొన్న సాగు చేసిన రైతులకు సంబంధిత కంపెనీల వద్ద నుండి ప్రతి ఎకరాకి రెండు లక్షల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఒకే పంచాయితీ పరిధిలో వందమందికి పైగా రైతులు నష్టపోయారని మండల వ్యాప్తంగా ఇంకా ఎంతమంది నష్టపోయి ఉంటారోనని రైతుల కష్టాన్ని దోచుకుని వందల కోట్లు కొల్లగొడుతున్న కంపెనీలకి మద్దతిస్తున్న అధికార ప్రతిపక్షానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్,వేల్పుల బాబురావు రైతులు పాల్గొన్నారు. 34

# జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

**- గొడవలు వద్దు-రాజీలు ముద్దు**




**భీమదేవరపల్లి మార్చి, 2(ప్రజాజ్యోతి):**
ఈనెల 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సద్విని చేసుకోవాలని ముల్కనూర్, వంగర పోలీసులు పిలుపునిచ్చారు. వివాదాలు అనేవి పెంచుకోవాలను కుంటే జీవిత కాలం కొనసాగు తాయి...ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి. మీరే తేల్చు కోండి వివాదా లు కావాలా. రాజీలు కావాలా. ఈనెల తేదీ. 08 వ తారీఖు హన్మకొండ కోర్టులో "జాతీయ మెగా లోక్ అదాలత్" ఉంది కాబట్టి ... మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా క్లోజ్ చేయబడును. 1. యాక్సిడెంట్ కేసులు 2. కొట్టుకున్న కేసులు, 3. చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు, 4. వివాహ బంధానికి సంబంధించిన కేసులు, 5. చిన్నచిన్న దొంగతనం కేసులు, 6. కరోనా అప్పుడు వేసిన నో మాస్క్ కేసులు ,డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ కేసులు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి... ఈ నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు , నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని నాలుగవ అడిషనల్ జె ఎఫ్ సి ఎం కోర్ట్ హన్మకొండ /ముల్కనూర్,వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో నీ వారు హాజరుకావాలని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య తెలిపారు. 25

## ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**టేకుమట్ల మార్చి మార్చి, 2(ప్రజాజ్యోతి):**
యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు టేకుమట్ల మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండ శ్రీకాంత్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి క్రియాశీలక పాత్ర పోషించి పునాదిగా నిలిచిందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి భూపాలపల్లి నియోజక వర్గంలో గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ బలోపేతానికి రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకెళ్తామని అన్నారు. అదే విధంగా నిరుద్యోగులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా విస్మరిస్తే ప్రజాప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే 50 వేలు పైచిలుకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఒక జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగుల పక్షాన నిలిచిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం యువకులంతా యువజన కాంగ్రెస్ జెండా కింద పనిచేసి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని బండ శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,కోశాధికారి శాస్త్రాల కిరణ్,జిల్లా నాయకులు కత్తి సంపత్,తోట గట్టయ్య, సంగి రవి,గునిగంటి మహేందర్,సంపత్ రావు, చందు,గొల్లపల్లి వెంకటేశ్వర్లు,గజ్జి రమేష్,అమ్ము తిరుపతి,బోణగిరి తిరుపతి,వంగ కుమారస్వామి, ప్రభాకర్,కుర్రే మల్లయ్య,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 37

## వికలాంగుడికి కిరాణా సరుకులు బియ్యం వితరణ

**- జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి**



**గణపురం మార్చి, 2(ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలల కేంద్రం లో నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు గాజ్జల సాంబయ్య వయసు 55 గణపురంలో రోడ్డు వెంట వెళుతుంటే చూసి చలించి మానవత్వం తో వెంటనే ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అ యిలి మారుతి గణపురం మండల కేంద్రంలో గాజ్జల సాంబయ్య గారి ఇంటికి వెళ్లి వారి కుటు ంబ పరిస్థితి తెలుసుకొని వారికీ నిత్యవసర సరుకు లు మరియు బియ్యం(25)కిలోల బ్యాగ్ కొని చ్చారు అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. 32

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**శాయంపేట మార్చి, 2 (ప్రజాజ్యోతి):** మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాబి షేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ అభివృద్ధికి ఎప్పుడు కట్టుబడి ఉంటుందని దానికి నిదర్శనమే ఈ రోజున ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అనుమతులు ఇస్తూ 450 కోట్ల రూపాయలను మంజూరు చేయడ మని వరంగల్ జిల్లాలో విమానాశ్ర యం ఏర్పాటు జరగడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఉపాధి కల్పన దొరుకుతుందని వ్యాపారాలు కూడా పెద్ద ఎత్తున వ్యాపారం కూడా జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి మాట్లా డుతూ కేంద్రప్రభుత్వ అధినేతగా దేశానికి ఏ ఏ రాష్ట్రాలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తిం చి రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తారని తెలంగాణ అభివృద్ధికి నరేంద్ర మోడీ ఎప్పుడు కట్టుబడి ఉన్నారని సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతోనే కేంద్ర ప్రభుత్వం ఉన్నదని మామునూ రు ఎయిర్పోర్టు మంజూరు చేయడం చాలా హర్షిం చదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్ భూత అధ్యక్షులు కడారి చంద్రమౌళి, కన్నెబోయిన రమేష్,మునుకుంట్ల చంద్రమౌళి, పున్నం సాంబయ్య, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. 23

# కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం అన్యాయం

**- తీవ్రంగా ఖండించిన వాడబలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**వెంకటాపురం,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని తెలంగాణ వాడబలిజ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కులగణన బీసీల జనాభా శాతం కొరకు న్యాయమైన పోరాటం చేస్తున్నా రని,బీసీల గొంతుకైనా మల్లన్నను అణ చివేయా లని చూడడం చాలా బాధాక రమని అన్నారు.ప్రభుత్వంలో ఉన్నటు వంటి అగ్రవర్ణాలకు చెందినటువంటి నాయకులు రాష్ట్రంలో ఉన్న బీసీ నాయ కులను ఎదగనీయకుండా తొక్కేస్తున్నా రని, దానికి ఉదాహరణ తీన్మార్ మల ్లన్న సస్పెండే నని అన్నారు.అలా చేయాలంటే ముం దుగా ప్రభుత్వంపై ముఖ్యమంత్రి పైనే విమర్శలు చేసినటువంటి అనేకమంది అగ్రవర్ణాలకు చెందిన టువంటి నాయ కులు ఎంతోమంది ఉన్నారని ,వారిని చేయకుండా బీసీల ఐక్యత కొరకు పోరాడు తున్నటువంటి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం సరికాదని అన్నారు. బీసీల కొరకు అహర్ని శలు కష్టపడుతున్న టువంటి తీన్మార్ మల్లన్న సస్పె న్స్ ను ఖండిస్తూ పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రం అంతట బీసీ నాయకులు ముందుకొచ్చి మల్లన్నకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. 39

# ఆకర్షిస్తున్న ఐదు అడుగుల పొట్లకాయ



**గణపురం మార్చి, 2 (ప్రజాజ్యోతి):** గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఐదు అడుగుల పొట్లకాయ అందర్నీ ఆకర్షిస్తుంది. నగరంపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి రవీందర్ రెడ్డి ఇంటి ఆవరణలో మొలచిన పొట్ల చెట్టుకు భారీగా ఐదడుగుల ఎత్తులో పొట్లకాయ పెరిగి అందర్నీ ఆకర్షిస్తుంది . దీంతో గ్రామంలోని ప్రజలు పొట్ట కాయను చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పొట్లకాయ భారీగా పెరగడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పొట్లకాయను చూసేందుకు తరలివస్తున్నారు31

# పాలకుర్తి బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఫ్యాన్లు, బెంచీలు బహుకరణ



**పాలకుర్తి మార్చి, 2(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని బస్టాండ్ లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వారి సౌకర్యార్థం సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా హెల్పింగ్ అండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ సహకారంతో ఆదివారం బస్టాండ్ ప్రాంగణంలో ఐదు ఫ్యాన్లు, ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు బహూకరించడం జరిగినది. గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య సహకారంతో సీసీ కెమెరాలు అందించడం జరిగింది. బస్టాండ్ లో ప్రయాణికులు ఎక్కువగా ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు, దొంగతనాలు చైన్స్ స్నాచింగ్, మహిళల పట్ల ఈవ్ టీజింగ్ జరగకుండా ఉండడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు. 38

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**- వాహనాలు తనిఖీ చేసిన ఎల్కతుర్తి పోలీసులు**





**ఎల్కతుర్తి మార్చి, 2(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జాతీయ రహ దారిపై ఎల్కతుర్తి పోలీసులు ఆదివారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరిగింది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక పి ఎస్ ఐ గోవర్ధన్ హెచ్చరించారు. ఈ సందర్భ ంగా పి ఎస్ ఎస్సై గోవర్ధన్ మాట్లా డుతూ. వాహనం నడిపే ప్రతి ఒక్క వ్యక్తి వాహనాల సరైన పత్రాలు తప్పనిసరిగా ఉంచుకొని వాహనాలు నడపాలని కోరారు. మద్యం సేవించి వాహ నం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదాల బారిన పడి ఆత్మీయులకు కుటుంబాలకు దూరమయ్యే ప్రమాదం జరుగు తాయి కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపండి వారి కుటుంబానికి దూరం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కానిస్టేబుల్లు బి. వీరస్వామి, సుమన్, గణేష్, వాహనదారులు ఉన్నారు

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి, 2(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి బాబాయి ముత్తడి వీర రెడ్డి కూతురు శ్వేత రెడ్డి – ప్రమోద్ రెడ్డి వివాహం కిష్టపురం క్రాస్ రోడ్డు వద్ద వి.ఆర్ గార్డెన్స్ లో జరుపగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీం–ర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు అనిమీ రెడ్డి,మాజీ పార్టీ నాయకులు, మత్తడి సాగర్ రెడ్డి, చందు సతీష్, పూస మధు, సంతోష్ గౌడ్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. 16

# సి.ఎస్.ఐ పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



**గణపురం మార్చి, 2(ప్రజాజ్యోతి):** గణపురం మండలం గాంధీనగర్ గ్రామములో ఉన్న సి.ఎస్.ఐ పాఠశాల వార్షికోత్సవం సందర్బంగా జరిగిన కార్యక్రమంలో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, పాటలు నాటకాలు ప్రదర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను ప్రశంసించారు. అంతేకాకుండా విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిర పడాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం ఉంటాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 30

# జాతీయ స్థాయి మాథ్స్ పోటీల్లో విజేతగా ల్యాదల్ల 'వికాస్ స్కూల్' విద్యార్థి



**దామెర, మార్చి 02 (ప్రజాజ్యోతి):** జాతీయ స్థాయి మాథ్స్ పోటీల్లో ల్యాదల్ల 'వికాస్ స్కూల్' విద్యార్థి విజేతగా నిలిచాడు. ఆదివారం హైదరాబాద్ లో విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీల్లో దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. దామెర మండలం ల్యాదల్ల గ్రామంలోని వికాస్ హై స్కూల్ కు చెందిన బి అయాన్ రెండవ తరగతికి చెందిన విద్యార్థి స్టార్ జూనియర్ లెవెల్ వన్ లో మూడవ బహుమతి గెలుచుకోవడం జరిగింది. విశ్వం ఎడ్యుటెక్ సీఈవో సతీష్ మరియు ప్రశాంత్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అబాకస్ టీచర్ ప్రణయ, వికాస్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎండి అక్బర్, శ్రీజ, యాకూబ్ పాషా మొదలగు వారు పాల్గొన్నారు. 20

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి పండగ ప్రారంభం



**ఘనపూర్ ప్రతినిధి ,మార్చి 02 ( ప్రజాజ్యోతి ) :**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూర్ గ్రామంలో గౌడ కులస్థులు శ్రీ కంఠమహేశ్వర స్వామి-సురమాంబ దేవి,వనం మైసమ్మ పండుగను అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. మొదటి రోజులో భాగంగా ఆదివారం ఆలయంలో దోర్నపాకు అలంకరణ, జల బిందెల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి బాబు గౌడ్ మాట్లాడుతూ జలాభిషేకంలో భాగంగా మగవారు తెల్ల పంచె , కండువా, తెల్ల బనియన్ మరియు స్త్రీలు పసుపు రంగు చీరలు ధరించి మంగళ హారతి, పసుపు కుంకుమ పంచామృతాలతో కంఠ మహేశ్వరుడి ఆలయానికి వెళ్లి జలాభిషేకం చేయడం జరిగింది. రెండవ రోజు బోనాలు,మూడో రోజు పట్నం వేయడం, గావు పట్టుట, బలి కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు బత్తిని బుచ్చయ్య గౌడ్,తాళ్లపెల్లి బుచ్చయ్య గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, కార్యదర్శి బల్ల రాజు గౌడ్, కోశాధికారి బత్తిని రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రమేష్ గౌడ్, సభ్యులు కనుకటి ఎల్లయ్య గౌడ్, కోతి సంపత్ గౌడ్, రంగు కుమార స్వామి గౌడ్, బత్తిని సంపత్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీధర్ గౌడ్ మరియు ప్రజలు పాల్గొన్నారు. 11



## ఎండిన పంట పొలాలకు రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి



**పాలకుర్తి మార్చి 02 ( ప్రజాజ్యోతి ) :**
ఎండిన పంట పొలాలను గుర్తించి రైతులకు ఎకరానికి 50వేల నష్టపరి హారం అందించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని నీరు లేక ఎండిన పంట పొలాలను సిపిఎం బృందం పరిశీలించినారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పంట పొలాలను పరిశీలించి ఎండిన పంట పొలాలను గుర్తించి రైతులకు నష్టపరిహం ఎకరానికి 50వేల చెల్లించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని, దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంన్నారని,పాలకుర్తి చెన్నూరు, రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయలేదని చెరువులు కుంటలులో నీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం రైతుల ను ఆదుకోవాలని, రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని తెలిపారు . జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 40 శాతం పంట పొలాలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందని. మార్చి 15 నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం ఉందని. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోక పోవడం వల్ల రైతులకు శాపంగా మారింది అన్నారు. ప్రభుత్వం దేవాదుల నీరు అందించి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు మాసంపల్లి నాగయ్య ఏదునూరి మదార్ కనుక చారి తదితరులు పాల్గొన్నారు. 17

## ఎన్నికల వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్**



**నర్సంపేట/మార్చి, 2 (ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో రైతాంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్‌లు అన్నారు.స్థానిక రామవరం (లక్నేపల్లి) లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయలు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం సాగర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు. పంట రుణాలు అందరికీ పంపిణీ చేయలేదు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రైతులు వ్యవసాయ తరుణంలో ప్రైవేట్ రుణాలపై ఆధారపడి అధిక వడ్డీలు చెల్లిస్తున్నారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి. వానాకాలం రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నది. రైతు భరోసాను అందరికీ రాలేదని అన్నారు. ధరణిలోని లోపాలను పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాలయాపనను నివారించి భూమాత సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రంలో ఏటా 6 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలి. క్వింటాల్ పత్తికి రూ. 475, వరికి రూ. 500, కందులుకు రూ. 400, సోయాకు రూ. 450, జొన్నలుకు రూ. 400, మొక్కజొన్న రూ. 330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలి. దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలి. అన్ని పంటలకు బోనస్ అమలు చేయకపోవడంతో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మూసివేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను తెరవాలని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు,జిల్లాకమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాస రెడ్డి, ఎస్కే అన్వర్, పిండిరాములు, అక్కపెల్లి సుధాకర్, కె వీరాచారి లింగాల మల్లయ్య, ఉంద్రాతి వెంకన్న శివ తదితరులు పాల్గొన్నారు. 12

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝూన్సీ రెడ్డి

**రాయపర్తి, మార్చి, 2(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలో పట్టణ యువజన నాయకులు పిరణి ప్రవీణ్, స్వాతి ల వివాహమహోత్సవా వేడు కలో ఆదివారం పాల్గొని వదువరుల కు నూతన వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఝాన్సి రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ రాష్ట్ర కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మండల పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, ఉన్నారు. 2



## ఎన్ఐటీ వరంగల్‌లో ఘనంగా స్ప్రింగ్‌స్ప్రీ' 2025 ముగింపు ఉత్సవాలు







**వరంగల్ బ్యూరో, మార్చి 02 (ప్రజాజ్యోతి):**
ఎన్ఐటీ వరంగల్‌లో స్ప్రింగ్‌స్ప్రీ' 2025 ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఈ సంబరాల్లో విద్యార్థులు, కళాకారులు, ప్రేక్షకులు విశేషంగా పాల్గొని, కళాత్మకత, బుద్ధిబల పరీక్షలు, సంగీతం, నాటకం,. ఫ్యాషన్ మరియు వినోదంతో కూడిన అనుభూతిని ఆస్వాదించారు. పోలారాయిడ్ ఫోటోగ్రఫీ కార్యక్రమంలో పాల్గొన్నవారు తక్షణమే అందించబడిన పోలారాయిడ్ ఫోటోలు ద్వారా తమ జ్ఞాపకాలను సజీవంగా దాచుకునే అవకాశం పొందారు. స్ట్రీట్ ఫోటోగ్రఫీ పోటీ కేవలం 15 నిమిషాల్లో వీధి జీవితం, సంస్కృతి గుణాత్మకంగా ఫోటోల్లో బంధించి, "ఫ్రేమ్ ఆఫ్ ఫేమ్" లో ప్రదర్శించబడింది. క్యూ ఫ్యాక్టర్ క్విజ్ ఎన్ఐటిడబ్ల్యూ పూర్వ విద్యార్థి ఆభాస్ దాస్‌గుప్తా నిర్వహించిన ఈ క్విజ్ పోటీ చరిత్ర, క్రీడలు, పాప్ కల్చర్ తదితర విభాగాల్లో ఆసక్తికరమైన ప్రశ్నలతో ఉత్కంఠగా సాగింది. తింక్ డ్రాప్ రివీల్ ప్లింకో బోర్డు గమ్ ఆఫ్ స్కిల్ లక్, ఆటగాళ్లు గరిష్ట స్కోర్ కోసం ప్రయత్నించారు. వాట్స్ ఇన్ ది బాక్స్ కళ్ళు కట్టిపెట్టిన ఆటగాళ్లు స్పర్శతోనే వస్తువులను గుర్తించాలి, నవ్వులు పూయించే క్షణాలు. పిక్చర్ పజిల్ వైద్య రంగానికి సంబంధించిన చిత్రాలను సరైన విధంగా అమర్చడం ద్వారా విజేతలుగా నిలిచే పోటీ. సంగీత మహోత్సవం సోలో ఇన్‌స్ట్రుమెంటల్స్ సంగీత క్లబ్ ఆధ్వర్యంలో తబలా, గిటార్, పియానో వంటి వాద్యాలతో సంగీత ప్రదర్శన జరిగింది. సోలో ఐడల్ స్ప్రింగ్‌స్ప్రీ సిగ్నేచర్ ఈవెంట్, సంగీత ప్రదర్శనల్లో పాటలు, ర్యాప్ పాటలతో శ్రోతలను అలరించారు. నాటక ప్రదర్శనలలో నుక్కడ్ నాటక్ లో వీధి నాటక ప్రదర్శన ద్వారా సామాజిక అంశాలను ప్రతిబింబిస్తూ మానవ విలువలను చాటిచెప్పింది. అరోహణ జూలియస్ మరియు సీజర్ కథ ఆధారంగా స్ఫూర్తిదాయక నాటకం ప్రదర్శించబడింది. బ్లిట్జ్ బుల్లెట్ చెస్ ఛాలెంజ్: మేధోబల పరీక్షగా, శీఘ్ర నిర్ణయాలతో ఆటగాళ్లు చెస్ పోటీలో ప్రతిభ చూపారు. తారల ప్రదర్శనలు గ్రాండ్ ఫినాలే:ప్రసిద్ధ గాయకుడు నిఖిల్ డిసౌజా తన అద్భుతమైన సంగీతంతో శ్రోతలను మైమరపించాడు. అనంతరం "అల్లూర్" ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరిగా, డీజే నైట్ తో ఉత్సాహభరితంగా ముగిసిన వేడుకలు, సాయంత్రం ఆలస్యమైనా సందడి తగ్గకుండా సాగాయి. స్ప్రింగ్‌స్ప్రీ 2025 ఎన్ఐటీ వరంగల్‌లో మరపురాని క్షణాలను అందించడంతో పాటు, యువత కళలు, సాహిత్యం, సంగీతం, నాటక రంగాల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు ఓ వేదికగా నిలిచింది. 42



# కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య

**- పెండల సంపత్ భూపాల్‌పల్లి జిల్లా బిసి ఇంటలెక్చువల్ ఫోరం కోఆర్డినేటర్**



**గణపురం మార్చి, 2(ప్రజాజ్యోతి):** గణపురం మండలం బస్వరాజపల్లి లో మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా బీసీల కోసం పోరాడుతున్న బీసీల ఆరాధ్య దైవం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారిని సస్పెండ్ చేయడం రెడ్ల అహంకారానికి ప్రతికగా బీసీ సమాజం భావిస్తా ఉన్నదని పెండల సంపత్ దుయ్యబడ్డారు జనాభాలో 60 శాతం ఉన్నటువంటి బీసీలను 42 శాతంగా సూచించిన కారణంగా సదరు వ్యవహారాన్ని వ్యతిరేకించినందుకు తీన్మార్ మల్లన్న గారిని సస్పెండ్ చేయడం జరిగినది భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ఎవరైతే బీసీ నాయకుడు బీసీల గళం విప్పుతారో బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎత్తిచూపుతారో బీసీల పక్షాన నిలబడతారో వారిని తక్షణమే పార్టీ నుంచి ప్రభుత్వ నుంచి తప్పించడం ఆనవాయితీగా మారింది అగ్రకులాలకు ఆధిపత్య వర్గాలకు బీసీలు ఎప్పుడూ కూడా ఆధిపత్య కులాల అగ్రవర్ణాల పల్లకి మోసే బోయిలుగానే మిగిలిపోవాలనేది వారి యొక్క అంతర్గత ఆలోచన విధానం పైకి ప్రజాస్వామ్య బద్ధంగా కనబడతారు కానీ లోపల నియంతృత్వ పోకడలకు తావిచ్చుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నటువంటి సందర్భం ఇది గతంలో చూసుకున్నట్లయితే అగ్రకులాలు ఆధిపత్య వర్గాలు కూడా ప్రభుత్వం మీద విరుచుట పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయి . వారిని సస్పెండ్ చేయరు వారిపై క్రమశిక్షణ చర్య తీసుకునే ధైర్యం కూడా చేయరు వారికి బీసీలు అంటే చులకన కాబట్టి బీసీలు ఎదుగుతే వారి పీఠం కదులుతుంది కాబట్టి ఆదిలోనే బీసీలను తొక్కినట్టయితే రాజ్యాధికారం వైపుకు దూరంగా ఉంటారు కాబట్టి ఏలినంత కాలం వారు రాజ్యం ఏలుకోవచ్చునని అన్ని పార్టీలలో ఉన్నటువంటి ఆధిపత్య వర్గాలు అగ్రకులాల వారి ఆలోచన విధానంలో కనబడతా ఉన్నది బీసీ సమాజమా ఇకనైనా కళ్ళు తెరవకుంటే మన బ్రతుకులతో పాటు భావితరాల భవిష్యత్తు కూడా ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉన్నది కావున బీసీ సోదరీ సోదరీమణులారా ఇకనైనా మనం ఏవిధంగానైతే విధి నిర్వహణ చేస్తున్నాము మన హక్కుల కోసం మనం పోరాటం చేయాల్సిందే మనం ఎంతో మనకంత వాట దక్కాల్సిందే దానికోసం ఎక్కడి వరకైనా వెళ్లాల్సిందే ఏ పోరాటానికైనా సిద్ధం కావాల్సిందే దయచేసి ఇకనైనా మనం కలిసికట్టుగా ఉండి ఏదన్న ప్రజాస్వామ్య బద్ధంగా కొట్లాడాలే కాబట్టి ఇప్పటికైనా మన ఓటు మనం వేసుకొని బీసీలను గనుక చట్టసభల్లోకి పంపినట్టయితే చట్టం చేసేవాడు మనవాడైతే బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సమాజం ఆలోచన విధానం కాబట్టి సోదరులారా విడిపోయినంత కాలం మనలా చెడగొడుతూనే ఉంటారు మనం కలిసి ఉంటే వారే భయపడే వెళ్ళిపోతారు కావున దయచేసి బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ సోదరీ సోదరీమణులారా ఏకంకండి రాజ్యాధికారం వైపు ముందుకు నడుద్దాం . ఏ త్యాగానికైనా సిద్ధపడి ఉన్నాం . ఎంతకాలం మనం అమాయకంగా ఉంటామో అంత కాలం మన మీద కత్తులు చూస్తూనే ఉంటారు ఈ సందర్భంగా నేను బీసీ సమాజానికి ఒక విషయం చెప్పదలచుకున్న ఎమ్మెల్సీ బీసీ బిడ్డ తీన్మార్ మల్లన్న ఏదైతే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ 29 జీవో మహిళా బిల్లు జనగణలో జరిగిన కులగలను వ్యతిరేకించిన కారణంగా న్యాయాన్ని ఎత్తిచూపిన కారణంగా సస్పెండ్ చేయడం జరిగింది . ఈ చర్యను ఆ ప్రజాస్వామ్యగా చర్యగా భావించి ఖండిస్తూ ఉన్నాము ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జంగిలి శ్రీనివాసరావు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గండు రమేష్ గణపురం మండల మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## గొడవలు వద్దు.. రాజీ ముద్దు

**-జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**

**-ముల్కనూర్, వంగర పోలీసుల పిలుపు**

**భీమదేవరపల్లి, మార్చి, 2 (ప్రజాజ్యోతి):**

ఈనెల 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సద్విని చేసుకోవాలని ముల్కనూర్, వంగర పోలీసులు పిలుపునిచ్చారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి. ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి. మీరే తేల్చుకోండి వివాదాలు కావాలా. రాజీలు కావాలా? ఈనెలతే 08న హన్మకొండ కోర్టులో "జాతీయ మెగా లోక్ అదాలత్" ఉంది కాబట్టి... మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా క్లోజ్ చేయ బడును. 1. యాక్సిడెంట్ కేసులు, 2. కొట్టుకున్న కేసులు, 3. చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు, 4. వివాహ బంధానికి సంబంధించిన కేసులు, 5. చిన్నచిన్న దొంగ తనం కేసులు, 6. కరోనా అప్పుడు వేసిన నో మాస్క్ కేసులు ,డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ కేసులు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి... ఈ నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు , నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని నాలుగవ అడిషనల్ జె ఎఫ్ సి ఎం కోర్ట్ హన్మకొండ /ముల్కనూర్ ,వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో నీ వారు హాజరుకావాలని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు







**గార్ల, మార్చి, 2 (ప్రజాజ్యోతి):**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా,మండల,గ్రామ స్థాయిలో నూతన కమిటీల నియామకం కోసం గార్ల మండలం జీవంచిపల్లి గ్రామం బొడ్రాయి సెంటర్ లో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు మాదిగను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ నియమించారు. శనివారం గార్ల మండలం జీవంచిపల్లి లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని నియమించారు ఈ సమావేశానికి ముందుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ అమరవీరులకి నివాళు లర్పించి ఆ తర్వాత ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తప్పకుండా అమ లు అవుతుంది మన రాష్ట్రం కూడా సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. ఉద్యమం చివరి దశ కి చేరుకుంది. కావున ప్రతి ఒక్క మాదిగ బిడ్డ నీ ఉద్యమంలో భాగమై రాబోవు తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. మందకృష్ణ మాదిగ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల్లో భాగం కావాలని అలాగే జనాభా దామాషా ప్రకారం మాదిగ కులంకు రావాల్సిన రిజర్వేషన్ 15% వాటా అనేది కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినామని చెప్పారు. మాదిగ యువత అంతా కూడా చదువుల బాటపట్టి ఉద్యోగ నోటిఫికేషన్లకు సన్నద్ధం కావాలని అలాగే రాజకీయ ఆర్థిక పరమైన విషయాల ఎదగాలని అని అన్నారు లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం జరుగుతుంది. అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమం తుది దశకు వచ్చింది అని అన్నారు. జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి ఆకర్షితులు కావద్దని కేవలం చదువు ద్వారానే మనకు అందాల్సిన ఫలాలు సరిగ్గా అందుతాయి అని అన్నారు. గార్ల ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు తో పాటు ఉపాధ్యక్షుడుగా సిరిపంగి రంజిత్,ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి మహేష్, అధికార ప్రతినిధి రంపే గిరివర్మ, ట్రెజరీగా దుద్దెల పవన్, ప్రచార కార్యదర్శి వంగూరి అజయ్, వల్లపుదాసు చైతన్య, దేశపాక శ్రీకాంత్, ఆర్గనైజర్ దేశపాక సాయినాథ్ కోఆర్గనైజర్ గా తిప్పారపు నాగరాజు,ఏర్పుల విజయ్ గౌరవ సలహాదారులు గిన్నారపు సీతారాములు,జింక రవి,కత్తుల ప్రశాంత్,సలహాదారులు గా మెరుగు క్రాంతి, పెద్దపంగి హనుమంతరావు,తగ్రి శ్రీకాంత్ ఈ సందర్భంగా గద్దపాటి నరసింహారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య,గార్ల బయ్యారం కన్వీనర్,జిల్లా నాయకులు గంటా శ్రీను,పోలేపాక ప్రవీణ్,జిల్లా మహిళా నాయకురాలు కత్తుల రేణుకా,రజియా,సావిత్రి, మంగలి స్వర్ణలత,చికూర్తి రవీందర్, పల్లేపంగు నాగరాజు తో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు సంఘ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తా అన్నారు.

## ఘనంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి, మార్చి 2 ప్రజా జ్యోతి:**
యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గజ్జల రమేష్ ,చిటుకూరి అనిల్ , బొల్లంపల్లి రాజు ,మాడుగుల చింటూ, అరవింద్ గౌడ్ , దిలీప్, రాజు,బొల్లంపల్లి రంజిత్, చిటుకూరి నితిన్, నిఖిల్, మహేష్,సందీప్, ,వేణు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమర వీరులకు ఘన నివాళులు

**వెంకటాపురం, మార్చి, 2(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటంలో అమరులైన మాదిగ వీరులకు ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఎస్పి మండల అధ్యక్షులు యాసం మహేష్ మాట్లాడుతూ..జాతి ఉద్యమంలో అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని ఏబిసిడి వర్గీకరణ పద్మశ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో సాధించి తీరుతామని అమరుల సాక్షిగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు తోకల శివ,ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి,సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్,నవీన్,కృష్ణ, బాలాజీ రావు,చిరంజీవి పాల్గొన్నారు.

